విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

● అదనపు కలెక్టర్ ప్రియాంక

పెన్‌పహాడ్‌లో నర్సరీని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ప్రియాంక

పెన్‌పహాడ్, జనవరి 31 : ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం పాఠశాలలోని విద్యార్థులకు మెనూ పాటిస్తూ నాణ్యమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ ప్రియాంక అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా ఆశ్రమ పాఠశాలను ఆమె అకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతతో పాటు ప్రతి విద్యార్థి 10 జీపీఏ సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అదనపు తరగతులు, స్డడీ అవర్స్ తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు అదనంగా మరో రూ.50 వేలు మంజూరు చేయించనున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలోని నర్సరీని సందర్శించి లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ నరేశ్, ఏపీఓ రవి, ఏపీఎం అజయ్, ఈసీ ఏకస్వామి, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్ : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఇన్‌చార్జి ఆర్డీఓ కృష్ణయ్య అన్నారు. మండలంలోని ఇస్తాలాపురం అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. అలాగే మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనం, వన నర్సరీలోని మొక్కలను, నెమ్మికల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో హాజరు పట్టికను, రేషన్ దుకాణంలో రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఆర్ఐ అంజయ్య ఉన్నారు.

రేషన్ బియ్యం దారి మళ్లిస్తే చర్యలు : ఆర్డీఓ

బొడ్రాయిబజార్ : రేషన్ డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ కృష్ణయ్య

బొడ్రాయిబజార్, జనవరి 31 : రేషన్ బియ్యం పక్కదారి మళ్లిస్తే డీలర్లపై చర్యలు తప్పవని సూర్యాపేట ఆర్డీఓ సీహెచ్.కృష్ణయ్య హెచ్చరించారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో రేషన్ డీలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి నెలా రేషన్ బియ్యం గడువు లోపు లబ్ధిదారులకు పంపిణీ చేయాలని సూచించారు. కార్డుదారుల నుంచి వేలి ముద్రలు వేయించుకుని వారికి డబ్బులిచ్చి కొనుగోలు చేసినా, అక్రమంగా బియ్యం వ్యాపారం చేసినా డీలర్లకు షోకాజ్ నోటీసులు ఇచ్చి సస్పెండ్ చేయడంతో పాటు డీలర్‌షిప్ తొలగిస్తామని హెచ్చరించారు. సమావేశంలో సూర్యాపేట తాసీల్దార్ శ్యామ్ సుందర్‌రెడ్డి, సూర్యాపేట, తుంగతుర్తి డీటీ సీఎస్ అధికారులు, రేషన్ డీలర్ అసోసియేషన్ సభ్యులు, డీలర్లు పాల్గొన్నారు.

సమయ పాలన పాటించాలి

పాలకవీడు : రేషన్ డీలర్లు సమయ పాటించి నిబంధనల ప్రకారం దుకాణాలను నిర్వహించాలని తాసీల్దార్ శ్రీదేవి అన్నారు. మండలంలోని శూన్యపహాడ్, కల్మటితండాలో పలు రేషన్ దుకాణాలను, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి మట్లాడారు. ఆయా రేషన్ దుకాణాలు, అంగన్‌వాడీ కేంద్రంలో స్టాక్ వివరాలను, రిజిస్టర్లను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రావుల నరేందర్, సీనియర్ అసిస్టెంట్ చంద్రమ్మ పాల్గొన్నారు.

గడువులోపు సీఎంఆర్ పూర్తి చేయాలి

● తాసీల్దార్ రమణారెడ్డి

తిరుమలగిరిలోని శ్రీలక్ష్మి రైస్ మిల్‌ను తనిఖీ చేస్తున్న తాసీల్దార్ రమణారెడ్డి

తిరుమలగిరి, జనవరి 31 : ప్రభుత్వం విధించిన గడువు లోపు మిల్లర్లు సీఎంఆర్ పూర్తి చేయాలని తాసీల్దార్ రమణారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఏఎస్ఆర్, శ్రీలక్ష్మి రైస్ మిల్లులను ఆయన సందర్శించారు. అలాగే ఫర్టిలైజర్ షాపులు, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అనంతరం చింతలకుంటతండా గ్రామ పంచాయతీలో శానిటేషన్ వర్క్‌ను తనిఖీ చేశారు.

2న ఎస్ఈ కార్యాలయం ముట్టడి

● సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

బొడ్రాయిబజార్, జనవరి 31 : నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసి ఎండిపోతున్న వరి పంటలను కాపాడాలని కోరుతూ ఈ నెల 2న సాగర్ ఎస్ఈ కార్యాలయ ముట్టడిని చేపట్టినట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ఎంవీఎన్ భవనంలో ఏర్పాటు చేసిన సీపీఎం జిల్లా కమిటీ, మండల కార్యదర్శుల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపి భూగర్భ జలాలు పెంపొందించి పంటలను కాపాడాలని కోరారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, పారెపల్లి శేఖర్, బుర్రి శ్రీరాములు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

చెన్నారిగూడెంలో పల్లె దవాఖానను ప్రారంభిస్తున్న జడ్పీ చైర్మన్ గుజ్జ దీపిక, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

పల్లెల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యం

● జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

చిలుకూరు, జనవరి 31 : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత కల్పిస్తామని జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని చెన్నారిగూడెం, ఆచార్యుల గూడెం, బేతవోలు, చిలుకూరులో సీసీ రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు, పల్లె దవఖానాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండలంలో అభివృద్ధికి తనవంతుగా కషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతీకోటయ్య, జడ్పీటీసీ బొలిశెట్టి శిరీశానాగేంద్ర బాబు, వైస్ ఎంపీపీ జనపనేని జానకి, మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యం

● ఎమ్మెల్యే మందుల సామేల్
● లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ
● పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

నూతనకల్‌లో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్, జవవరి 31 : నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి సమగ్ర అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రూ.50 లక్షలతో నిర్మించే నూతన గ్రామ పంచాయతీ భవనానికి, రూ.71 లక్షలతో చేపట్టే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పార్టీలకు అతీతంగా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయంలో 71 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతీసంజీవ రెడ్డి, జడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ ఇందిర, సర్పంచ్ తీగల కరుణశ్రీగిరధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ, పీఆర్ ఏఈ లావణ్య, ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, నాయకులు మహేశ్వరం చంద్రకళ, దరి పెల్లి వీరన్న, కృష్ణారెడ్డి, కృష్ణప్రశాంత్, సజ్జన్ నాయక్, ప్రసాద్‌రావు, ఫజుల్లా పాల్గొన్నారు.

సర్పంచులకు సన్మానం

అర్వపల్లి : సర్పంచులను సన్మానిస్తున్న ఎంపీపీ రేణుకాలక్ష్మీనర్సయ్యాదవ్

తుంగతుర్తి, జనవరి 31 : సర్పంచుల పదవీకాలం ముగిసినందున అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులకు బుధవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవితా రాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఎంపీడీఓ భీమ్‌సింగ్ నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు నల్లు రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

గరిడేపల్లి, జనవరి 31 : గ్రామ సర్పంచుల పదవీ కాలం పూర్తైన సందర్భంగా మండలంలోని కీతవారిగూడెం, పరెడ్డిగూడెం గ్రామాల్లోని వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు కలిసి ఆయా గ్రామాల సర్పంచులు కీత జ్యోతీరామారావు, వీరంరెడ్డి లక్ష్మీశంబిరెడ్డిను బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో పరెడ్డిగూడెం వైస్ సర్పంచ్ సైదమ్మ, హెచ్ఎం సైదానాయక్, పంచాయతీ కార్యదర్శి రేణుక పాల్గొన్నారు.

అర్వపల్లి : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్యాదవ్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమేశ్ చారి, ఏపీఓ సందీప్‌కుమార్, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ నవీన్, పర్సాయపల్లి ఎంపీటీసీ రాచకొండ గీతాసురేశ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన ఉండాలి

● ఎంపీపీ రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ భిక్షం

సూర్యాపేట రూరల్ : సోలిపేటలో పౌర హక్కుల దినోత్సవంలో మాట్లాడుతున్న ఎంపీపీ రవీందర్‌రెడ్డి

సూర్యాపేట రూరల్, జనవరి 31 : పౌరులు తమ హక్కుల గురించి తెలుసుకుని వాటిని కాపాడుకోవాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. బుధవారం మండలంలోని సోలిపేట గ్రామంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో వారు మాట్లాడారు. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను దళితులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, సర్పంచ్ బీరవోలు శోభారాణి, ఉప సర్పంచ్ నర్ర సుగుణమ్మ పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని యాతవాకిళ్ల గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. సమావేశానికి తాసీల్దార్ మంగా రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలతో కేసులు నమోదు చేస్తామన్నారు. సమావేశంలో సర్పంచ్ కోలా హలం లక్ష్మీనరసింహరాజు, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, కాలనీవాసులు పాల్గొన్నారు.

పాలకవీడు : మండలంలోని శూన్యపహాడ్ గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీదేవి, ఎస్ఐ లింగయ్య, సర్పంచ్ రమావత్ బిక్కి, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ ఉద్యా నాయక్, పంచాయతీ కార్యదర్శి రావుల నరేందర్ పాల్గొన్నారు.

జాన్‌పహాడ్ దర్గా ముతావళీలం మేమే

● హైమద్ హుస్సేన్, గులాం రసూల్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జాన్‌పహాడ్ దర్గా హక్కుదారులు

బొడ్రాయిబజార్, జనవరి 31 : నాలుగు వందల ఏండ్లుగా జాన్‌పహాడ్ దర్గాకు తమ తాత, ముత్తాతలు సాంప్రదాయబద్ధంగా ముతావలీలుగా వ్యవహరించారని, అయితే 1989లో వక్ఫ్ బోర్డు స్వాధీనం చేసుకున్న తర్వాత తమను దర్గాలోకి రానివ్వడం లేదని దర్గా హక్కుదారులుగా పేర్కొంటున్న హైమద్ హుస్సేన్, గులాం రసూల్ అన్నారు. ఈ విషయమై తాము కోర్టుకు వెళ్లి తీర్పు తెచ్చినప్పటికి తమకు వక్ఫ్ బోర్డు అధికారులు ముతావళిలుగా హక్కులు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..దర్గాలో తాయత్తులు కట్టడం, దట్టీలు కట్టడం, కందూరులు చేస్తే డబ్బులు వసూలు చేయడం వంటి చర్యలకు పాల్పడుతూ భక్తులను నిలువునా దోచుకుంటున్నట్లు ఆరోపించారు. చివరికి పేకాట ఆడుతూ పట్టుబడి దర్గా ప్రతిష్టకు భంగం కలిగించినట్లు తెలిపారు. కోర్టు తమను హక్కుదారులుగా గుర్తించాలని తీర్పు ఇచ్చినప్పటికి వక్ఫ్ బోర్డు అధికారులు తమను దర్గాకు రానివ్వడం లేదన్నారు. అలాగే ఇటీవల దర్గాలో నిర్వహించే వివిధ రకాల విక్రయాలకు టెండర్లు పిలువడం జరిగిందని ఈ విషయమై తాము కోర్టుకు వెళితే కోర్టు టెండర్లను నిలిపివేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికి అధికారులు టెండర్లు ఖరారు చేసే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకుని తమను హక్కుదారులుగా గుర్తించాలని కోరారు. సమావేశంలో దర్గా హక్కుదారులు మహమ్మద్ హన్నన్, మహమ్మద్ హుస్సేన్, మహమ్మద్ సాలార్ పాల్గొన్నారు.

విశాంత్ర ఉద్యోగులను సన్మానిస్తున్న రావెళ్ల సీతారామయ్య

విశ్రాంత ఉద్యోగులకు సన్మానం

కోదాడ టౌన్, జనవరి 31 : పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో విశాంత్ర ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలు బుధవారం నిర్వహించి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య మాట్లాడుతూ.. ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెంపల్లి వెంకటేశ్వర్‌రావు, కార్యదర్శి లక్ష్మీనర్సయ్య, జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, బొల్లు రాంబాబు, అమృతారెడ్డి, విద్యాసాగర్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

● ఎంపీపీ అంజయ్య

అడ్డగూడూరులో సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న ఎంపీపీ దర్శనాల అంజయ్య

అడ్డగూడూరు, జనవరి 31 : గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీపీ దర్శనాల అంజయ్య అన్నారు. మండలకేంద్రంలో నిర్మించిన సీసీ రోడ్లను సర్పంచ్ బాలెంల త్రివేణితో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గాన్ని సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడకాల రణధీర్‌రెడ్డి, వార్డు సభ్యులు బైరెడ్డి నర్సిరెడ్డి, దాసరి బాలరాజు, రేవతి, కరుణ, ముత్తయ్య, నాయకులు పూలపల్లి సోమిరెడ్డి, గూడెపు పాండు, గురుమూర్తి పాల్గొన్నారు.

గద్దర్‌కు నివాళి

అర్వపల్లి, జనవరి 31 : ప్రజా యుద్ధ నౌక, గాయకుడు గద్దర్ జయంతిని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బహుజన కళ వేదిక, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీయూఎస్ఐ(ఆర్ఎం) రాష్ట్ర అధికార ప్రతినిధి చామకూరి నర్సయ్య, ఎంసీపీఐయూ డివిజన్ ఇన్‌చార్జి ఈదుల వీరపాపయ్య, సామాజిక అధ్యయన వేదిక నాయకుడు తడిపెల్లి వెంకట్, ఓయూ జేఏసీ నేత నోముల వంశీ, శ్రీకాంత్, సురేశ్, రవి, శేఖర్ పాల్గొన్నారు.

మేళ్లచెర్వులో పశు వైద్య శిబిరం

జిల్లా పశు వైద్యాధికారి శ్రీనివాస్‌రావుతో కలిసి శిబిరాన్ని ప్రారంభిస్తున్న మై హోం ప్లాంట్ హెడ్ శ్రీనివాస్‌రావు

మేళ్లచెర్వు, జనవరి 31 : మై హోం సిమెంట్ ఇండస్ట్రీస్, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పశు వైద్య కేంద్రంలో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా పశు వైద్యాధికారి డి.శ్రీనివాస్‌రావుతో కలిసి ప్లాంట్ హెడ్ ఎన్. శ్రీనివాస్‌రావు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సతో పాటు పెరటి కోళ్లు, పెంపుడు కుక్కలకు వ్యాధి నిరోధక టీకాలు వేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ గోవిందరెడ్డి, పశు వైద్యాధికారులు ఉషారాణి, శ్రీనివాస్‌రెడ్డి, మై హోం జీఎం నాగేశ్వర్‌రావు, జగన్నాథరావు, రత్నం పాల్గొన్నారు.

స్వపరిపాలనలో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

కోదాడ రూరల్, జనవరి 31 : పట్టణ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, విద్యాశాఖ అధికారులుగా ఆలరించారు. కార్యక్రమంలో ఎంఈఓ సలీంషరీఫ్, ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నాగరాజుకు ఆరోగ్య బీమా చెక్కు అందజేస్తున్న రామ్‌కో సిమెంట్ అధికారులు

ఆరోగ్య బీమా అందజేత

అర్వపల్లి, జనవరి 31 : మండలంలోని భవన నిర్మాణ కార్మికుడు అరిగె నాగరాజు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకున్నాడు. భవన నిర్మాణ కార్మికులకు రామ్‌కో సిమెంట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆరోగ్య బీమా సౌకర్యం ఉండడంతో బుధవారం సేల్స్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ సాయి శంకర్, టెక్నికల్ ఇంజినీర్ గుగులోతు బాలకృష్ణ బాధితుడికి అర్వపల్లిలో రూ.25 వేల అందజేశారు. కార్యక్రమంలో మొరిశెట్టి రామ్మూర్తి సన్స్, మేస్త్రీలు కూర జహంగీర్, మధుసూదన్, లింగమల్లు పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్ ఎస్ఐగా సైదులు

బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ సైదులు

ఆత్మకూర్.ఎస్, జనవరి 31 : ఆత్మకూర్.ఎస్ నూతన ఎస్ఐగా వై.సైదులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ వెంకట్‌రెడ్డి సూర్యాపేట జిల్లా వీఆర్‌కు బదిలీ అయ్యారు. నాగారం ఎస్ఐగా పనిచేసే సైదులు ఇక్కడకు వచ్చారు.

నిధుల దుర్వినియోగంపై కలెక్టర్‌కు వినతిపత్రం

మేళ్లచెర్వు, జనవరి 31 : మండలంలోని రామాపురం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలని కోరుతూ పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు బుధవారం సూర్యాపేటలో కలెక్టర్ వెంకట్రామ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కొట్టె సైదేశ్వర్‌రావు, రంగిశెట్టి సైదయ్య, వెంకయ్య, రామనరసయ్య, లక్ష్మీప్రకాశ్, హైమావతి పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలి

● ఎస్ఐ పరమేశ్

నేరేడుచర్ల, జనవరి 31 : గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు, దాతలు సహకరిచాలని ఎస్ఐ పరమేశ్ కోరారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒక్క కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. దొంగతనాలు జరిగిన సమయంలో ఆ గ్రామంలో సీసీ కెమెరాలు ఉంటే వెంటనే వారిని గుర్తించి పట్టుకోవడానికి ఉపయోగపడుతాయన్నారు. నేరేడుచర్ల పట్టణంతో పాటు దిర్శించర్ల, చిల్లేపల్లి, పెంచికల్‌దిన్నె, కల్లూరు ఎక్స్ రోడ్డు వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

విద్యుత్ స్తంభం పైనుంచి పడ్డ వ్యక్తి మృతి

మేళ్లచెర్వు, జనవరి 31 : విద్యుత్ స్తంభం పైనుంచి మంగళవారం ప్రమాదవశాత్తు కిందపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. బుధవారం ఎస్ఐ సురేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. నడిగూడెం మండలం సిర్పూర్ గ్రామానికి చెందిన జంపాల కరుణాకర్ (30) మండల పరిధిలోని రామాపురం గ్రామానికి విద్యుత్ తీగలు లాగడానికి మంగళవారం వచ్చాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభం ఒరిగిపోవడంతో కరుణాకర్ కిందపడి గాయపడ్డాడు. స్థానికులు చికిత్స కోసం కోదాడ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం రాత్రే మృతిచెందాడు. కరుణాకర్‌కు భార్య, కూతురు ఉన్నారు. కరుణాకర్ తల్లి సులోచన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నర్సింగ్ ఆఫీసర్లుగా భరత్‌రెడ్డి, నాగార్జున

బొడ్రాయిబజార్, జనవరి 31 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడకుడకు చెందిన కొత్తపల్లి భరత్‌రెడ్డి నర్సింగ్ ఆఫీసర్‌గా ఎంపికయ్యాడు. మెడికల్ అండ్ హెల్త్ రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించిన పరీక్షలో భరత్ రెడ్డి ఈ ఉద్యోగం సాధించాడు.

ఆత్మకూర్.ఎస్ : మండల కేంద్రానికి చెందిన బొడ్డు నాగార్జున నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నాగార్జునను పలువురు బంధువులు, మిత్రులు, గ్రామస్తులు అభినందించారు.